DECEMBER 2023 **U/ID 30778/ULB1A**

Time : Three hours Maximum : 75 marks

PART A — (10 × 2= 20 marks)

I. క్రింది వాటిలో పదింటికి 30 పదాల్లో సమాధానాలు రాయండి.

1. ప్రహ్లాదుడికి హిరణ్యకశిపునికి మధ్యగల వైరం తెల్పండి.

2. అర్జునుడు మత్స్యయంత్రాన్ని పడగొట్టిన విధమెట్టిది.

3. సభామండపంలో దృష్టద్యుమ్నుడు ఏమని ప్రకటించాడు?

4. ప్రహ్లాదుడు తండ్రితో హరిభక్తి గురించి ఏమని చెప్పాడు?

5. సామ, దాన, భేద దండోపాయాలు అర్థం ఏమిటి?

6. ప్రహ్లాదుని తల్లిపేరు ఏమిటి?

7. నవవిధభక్తి మార్గాలు ఏవి?

8. చండామార్కుడు హిరణ్యకశిపుని ఏమని ప్రార్థించాడు?

9. ద్రౌపది మండపంలో ఏ విధంగా కనిపించింది?

10. స్వయంవర మండపం ఎక్కడ ఏర్పాటు చేయబడింది?

11. అర్జునుడు ఉత్సాహంతో ధనస్సు దగ్గరకు వెళ్లినప్పుడు బ్రాహ్మణులు ఏమని తలచారు?

12. హిరణ్యకశిపుడు బ్రహ్మ దగ్గర ఏం వరం కోరుకున్నాడు?

PART B — ($5 \times 5 = 25$ marks)

II. క్రింది వాటిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.

13. తనశక్తి యెఱుంగక దుర్విదగ్ధుడై

14. బ్రాహ్మణ తేజం బజేయంబు.

15. పుట్టంబులు విడిచివీచి యార్చిరి.

16. లీలలందును బొంకులు లేనివాడు.

17. అదేల తండ్రి వడి జంపగ బంపె.

18. చదువగ వలయును జనులకు

19. మేమొక్క భిక్ష తెచ్చితిమి

PART C — (3 × 10 = 30 marks)

III. క్రింది వాటిలో మూడింటికి 500 పదాల్లో సమాధానాలు రాయండి. 24వ ప్రశ్న తప్పనిసరి.

20. ద్రౌపది స్వయంవరంలోని ద్రౌపది పాత్ర ఔచిత్యాన్ని విశ్లేషించండి.

21. ప్రహ్లాదుడు హిరణ్యకశిపుల మధ్యగల వైరాన్ని చర్చించండి.

22. ద్రౌపది స్వయంవరం జరిగిన విధానం వివరించండి.

23. ప్రహ్లాదుడు హరిభక్తి గూర్చి ఏమని పల్కెను?

24. (a) క్రింది వాటిలో ఒక దానికి సంధికార్యం రాయండి.

(i) విమలాచార్యుడు

(ii) ఇమ్మనుజ

(b) క్రింది వాటిలో ఒక దానికి విగ్రహవాక్యం రాసి సమాసాన్ని గుర్తించండి.

(i) లలితాంగి

(ii) మహార్ణవము

(c) క్రింది వాటిలో ఒక పద్యపాదానికి గణవిభజన చేసి ఏ పద్యమో గుర్తించండి.

(i) తేజున్ భ్రాతృచతుష్క మధ్య గతుగౌంతేయాగ్రజున్ ధర్మజున్

(ii) స్వాదకతోరకున్ గలుషజాలమ హోగ్రపనీకుతా రకున్
